
# ప్రభుత్వ డిగ్రీ కళాశాల

సదాశివపేట, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Telugu Literary, Culture & Language Studies
Vol. 16 - Issue. 01 - Spl. Edition - February 2019 - ISSN No. : 2456-4702



# సాహిత్యం - నవరసాలు

## జాతీయ సదస్సు

తేది: 21-02-2019

ప్రత్యేక సంచిక - ప్రధాన సంపాదకురాలు :
డా॥ ఎస్. బేబిరమణి
శాఖాధిపతి, తెలుగు విభాగం,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సదాశివపేట, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

Scanned with CamScanner

| | | |
|---|---|---|
| ...వద సాహిత్యంలో కరుణ రస పోషణ | - పెండ్యాల భార్గవి | 86 |
| రామదాసు కీర్తనలలో - భక్తి రసం | - నిమ్మ లావణ్య | 89 |
| 28. ప్రబంధ సాహిత్యంలో హాస్యరస పోషణ | - నడిమెట్ల శివశేఖర్ | 92 |
| 29. తెలుగు నవలా సాహిత్యం - నవరసాలు | - మలిపెద్ది నాగరాజు | 94 |
| 30. ప్రబంధ సాహిత్యంలో వెల్లివిరిసిన శృంగార చంద్రికల భోగవైభాగ్యం | - డా॥ పల్లి చిన్నారావు | 96 |
| 31. మను చరిత్రలో శృంగార రస పోషణ | - చామనపల్లి పృథ్వీరాజు | 102 |
| 32. నాటక సాహిత్యం - రసం - రస సమన్వయం | - శ్రీమతి రాజ్యలక్ష్మి | 105 |
| 33. భార్గవరామ చరిత్రం - వీర రసపోషణ | - జి. రమేశ్ | 109 |
| 34. ప్రబంధ కావ్యం - శృంగార రసం | - దేవసాని సోని | 112 |
| 35. శృంగార నైషధం - శృంగార రస పోషణ | - వేణు జంగిటి | 115 |
| 36. వేయి పడగలు - కరుణ, శృంగార, భక్తి రసాలు | - అవధానం సుజాత | 118 |
| 37. కవిత్రయ భారతం - రసావిష్కరణ | - డా॥ బాచిమంచి వెంకటేశ్వర్లు | 122 |
| 38. నవరస మిశ్రితం - ప్రభావతీ ప్రద్యుమ్నం | - డా॥ పి. లలితవాణీ | 125 |
| 39. కరుణరసాత్మక నవల 'మూగవాని పిల్లనగ్రోవి' | - డా॥ ఎం. రమేశ్ బాబు | 129 |
| 40. శివకవుల సాహిత్యం - రసవాదం | - నందిగామ నిర్మలకుమారి | 132 |
| 41. కె. సభా కథలు - కరుణరసం | - వారణాసి మల్లీశ్వరి | 137 |
| 42. భాగవతంలో అద్భుత రసం | - కుమ్మరి ఎల్లప్ప | 140 |
| 43. "దంపతుల ప్రథమ కలహం" కథలో "కరుణ రసం' | - డా॥ బి. భీమమ్మ | 143 |
| 44. కవిత్రయ భారతం - నవరస రమ్యం | - డా. పి.వి. ఉమాశశి | 146 |
| 45. నానారసాభ్యుదయోల్లాసము | - డా. ఎస్. మృదుల | 150 |
| 46. రంగనాథ రామాయణం, మొల్ల రామాయణాలలో నవరసాల పరిశీలన | - శివునూరి చంద్రశేఖర శర్మ | 153 |
| 47. తిక్కన మహాభారతంలో నవరసాలు | - యం. స్వర్ణలత | 159 |
| 48. జానపద గేయాలు - హాస్యరసం | - నండూరి అనంతలక్ష్మి | 162 |
| 49. నన్నయ్య భారతం - మధుర రస గుణాలు | - ఎల్. రేఖ | 165 |
| 50. జానపద పురాణ సాహిత్యంలో రస చర్చ | - కొండిగారి బుచ్చయ్య | 170 |
| 51. యం.డి. సౌజన్య నాటికలు - రస పోషణ | - డా॥ బూసి వెంకటస్వామి | 174 |
| 52. భానుమతీ రామకృష్ణ గారి అత్తగారి కథలు - హాస్యం | - డాక్టర్ వై. శ్రీలత | 179 |


Scanned with CamScanner

...ECIAL EDITION
UGC Approved Journal No. 42500

# ...పతుల ప్రథమ కలహం" కథలో "కరుణ రసం'

- డా॥ బి. భీమమ్మ, అధ్యాపకురాలు, తెలుగు విభాగం, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, బేగంపేట్, హైదరాబాద్.

తొలి తెలుగు కథారచయిత్రిగా వెలుగులోకి వచ్చిన భండారు అచ్చమాంబ రాసిన "దంపతుల ప్రథక కలహం" కథలో ఓ వెచ్చని సెలయేరై, ఓ చల్లని చిరుగాలై, ఒకమ్మని లాలిపాటై, కరుణరసాన్ని ఒలికించి... ఆపై ఓ సంసార సంగీత వీణాతంత్రుల్ని మృదుమధురంగా మోగించింది. ఈ కథ 1902 లో రచించబడింది. హిందూసుందరి పత్రికలో ప్రచురింపబడి, ఎందరో దంపతులకు ఆదర్శంగా నిలబడింది.

కథలో ప్రధానంగా లలిత, నారాయణరావు దంపతులతో పాటుగా పార్వతమ్మ పాత్ర కనిపిస్తుంది. లలిత నారాయణరావులకు పెళ్ళయి రెండు నెలలు కావొస్తుంటుంది. నారాయణరావు మృధుస్వభావి భార్యను అమితంగా ప్రేమిస్తాడు. లలిత మంచిపిల్ల, కాని కొంచెం పెంకి స్వభావం, బాలచాపల్యం తగ్గలేదు. దీంతో ప్రతి చిన్న విషయానికి కోప్పడటం, తాను అనుకున్నదే జరగాలనుకోవడం, వంటి మొండితనం భర్తకు విసుగు తెప్పిస్తుంటుంది. భార్య ప్రవర్తన అతడికి బాధను కలిగిస్తుంటుంది. ఈ క్రమంలో పార్వతమ్మ పాత్ర లలితలో మార్పు కోసం ప్రయత్నిస్తుంది. ఈమె లలితకు స్వయనా అమ్మమ్మ. తన జీవితంలో జరిగిన యదార్థ సంఘటనను మనవరాలికి తెల్పి, ఆమె సంసారాన్ని చక్కదిద్దాలనుకునే తాపత్రయం ఈ పార్వతమ్మలో మెండుగా కనిపిస్తుంది. ఈవిధంగా ముగ్గురు వ్యక్తుల మధ్య సాగిన కథా విధానంలో నారాయణరావు పాత్ర పూర్తిగా కరుణ రసభరితమై కనిపిస్తుది. లలిత ప్రవర్తనలో భీభత్సం కనిపించినప్పటికీ, చివరకు కరుణరసమే పైచేయి అవుతుంది. ఒక అమ్మమ్మ పార్వతమ్మలోనూ కరుణరసమే కన్పిస్తుంది. అటు తన మనవరాలికోసం, ఇటు తన జీవితం కోసం పార్వతమ్మ కరుణరసానికే ప్రాధాన్యత ఇస్తూ కథానాయికలా గోచరిస్తుంది. కథా వివరాల్లోకి వెళ్తే... "నేను పెండ్లాడిన భార్యనునే గాని, దాసిని కాను, వివాహమాడుట వల్లనను భర్తకు దాసినగుదునాయేవి?" అంటూ కథ ప్రారంభం అవుతుంది. అప్పుడు అమ్మమ్మ పాత్ర పార్వతమ్మ "లలితా! నీవు వెఱ్ఱిదానవా యేమి? ముసలి దానిని నా మాట నించుక వినుము. నీవిటువంటి మాటలన గూడదు..." అంటూ మనవరాలికి సర్దిచెప్పే ప్రయత్నం చేస్తుంది.

ఇక్కడ కథ చదివిన పాఠకుడు లలిత పాత్రలో విపరీత ధోరణిని తప్పకుండా గ్రహిస్తాడు. కథా ప్రారంభంలో పాఠకుడు పొరబడే అవకాశం వున్నా, కథ మొత్తం చదివాక లలిత సున్నితమైన మనస్తత్వంగా అర్థం అవుతుంది.

కథలో నారాయణరావు నాటకశాలకు వెళ్ళి నాటకం చూడాలనుకుంటాడు. విషయాన్ని స్నేహితులతో చర్చించి సతీసమేతంగా నాటకశాలకు రమ్మంటాడు. విషయాన్ని భార్యకు చెప్పి ఆమెలో ఆనందాన్ని చూడాలనుకుంటాడు. తీరా ఇంటికి వెళ్ళి విషయాన్ని చెప్పిన నారాయణావుకు నిరాశ ఎదురౌతుంది. బాధ, ఆవేదన, కోపం... ఇవన్నీ చుట్టుముట్టి వేధిస్తాయి. ఎందుకంటే లలితలో ఆనందాన్ని చూడాలని వచ్చిన నారాయణరావుకు "మరొక్కరే చూడ బొండు టిక్కట్లు కొననప్పుడు నన్నడిగితిరా! నేడు నేను వచ్చుటకు వీలులేదు. వేరొక స్థలమునకు బోవలయును" అన్న భార్య మాటలు మనస్తాపం కలిగిస్తాయి. ఇద్దరి మధ్య కాసేపు వాదన జరుగుతుంది. లలిత నాటకశాలకు వెళ్ళక పోవడానికి పెద్ద కారణాలు ఏమి కనబడవు. ఆమె పొగరే ఒక కారణంగా కనిపిస్తుంది. దీంతో అతడొక్కడే నాటకశాలకు వెళ్తాడు. అందరు సతీసమేతంగా వస్తారు. తానొక్కడే ఒంటరిగా కూర్చుని నాటకాన్ని చూడలేకపోతాడు. అన్యమనస్కుడిగా వుంటాడు. అతడి వ్యక్తిగత వివరాల్లోకి వెళ్తే అతడొక పెద్ద ఉద్యోగి. నెలకు 100 రుపాలయ జీతం



Scanned with CamScanner

# వసుధా నర్తనము



## ప్రపంచ నృత్య దినోత్సవ ప్రత్యేక సంచిక - 2019

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి**

(భాషా సాంస్కృతిక శాఖ)

విజయవాడ

Scanned with CamScanner

# విషయ సూచిక


1. కూచిపూడి నృత్య రూపకాలలో సామాజిక స్పృహ 1
   –డా॥ అమలాపురం కన్నారావు

2. రామకృష్ణగారి దృక్పథం – శాస్త్రీయ నృత్యంలో జానపద మూలాలు 11
   – డా॥ సి.ఎన్. గోపీనాథ్ రెడ్డి

3. కడప జిల్లా డప్పుల నృత్యం – ప్రదర్శనా పద్ధతులు 18
   –ప్రొఫెసర్ రాంప్రసాద్ రెడి

4. జానపదుల పౌరాణిక పరిజ్ఞానానికి ప్రతీక – చెక్క భజన కళారూపం 21
   –డా॥ ఎస్. చిన్నరెడ్డయ్య

5. అనంతపురం జిల్లా ప్రత్యేక కళారూపం ఉరుము నృత్యం 26
   –డా॥ పి. రమాదేవి

6. పేరిణి నర్తనము – లాస్యతాండవయుక్తం 30
   –డా॥ సువర్చలా దేవి

7. చిత్తూరు జిల్లా జానపద నృత్యాలు 37
   –డా॥ ఎన్. ఈశ్వర రెడ్డి

8. పేరిణి–పంచాంగాలు–పరిణామక్రమం 48
   –పేరిణి కుమార్

9. పోతురాజు నృత్యం 56
   – డా॥ బి. భీమమ్మ

10. వీరముష్టి– వీరనాట్యం 59
    – యం. మాధవి

11. నాట్యశాస్త్రాది గ్రంథాలు–తెలుగు అనువాదకుల కృషి 64
    –డా॥ ఆర్. వాసుదేవ్ సింగ్

12. గొండుల దండారి, గుసాడి నృత్యాలు 71
    – డా॥ నూల నాగరాజు

13. కూచిపూడి యక్షగానాల విశిష్టత 74
    – డా॥ శ్రీదేవి

14. నాట్యాభ్యాసం – నాడు నేడు 86
    – డి. కనక విజయలక్ష్మి

15. నాట్యకళలో స్త్రీల ప్రాముఖ్యత 90
    – ఇందుమతి గంటి

16. గొల్ల కురుమల సంప్రదాయం – ఒగ్గుడోళ్ళ నృత్యం 94
    – దూదిమెట్ల శ్రీనివాస్


Scanned with CamScanner

# పోతురాజు నృత్యం

– డా॥ బి.
తెలుగు అధ్యాపకురాలు
డిగ్రీ మహిళా కళాశాల, హైదరాబాద్

పోతురాజును కొన్ని ప్రాంతాల్లో పోతరాజు అని కూడా అంటారు. ఈ పోతురాజు గ్రామదేవతల తమ్ముడుగా జానపదులు నమ్ముతారు. ఈ గ్రామదేవతలు మొత్తం ఏడుమంది అని జానపదుల విశ్వాసం. వీరు వరుసగా ఎల్లమ్మ, పోషమ్మ, గౌరమ్మ, గజ్జెలమ్మ, బాలమ్మ, మైసమ్మ, మాంకాళమ్మ. ఈ ఏడుగురిని జానపదులు తమ కులదైవాలుగా, గ్రామ దేవతలుగా ఆరాధిస్తుంటారు. వీళ్ళకు తమ్ముడిగా జన్మించిన వాడే పోతురాజు.

## పోతురాజు వేషం-పూర్వాపరాలు :

ఏడుగురు గ్రామదేవతలకు తమ్ముడిగా జన్మించిన పోతురాజు ఎందుకు ఆవేషం ధరిస్తాడు అనే సంగతి చాలామందికి తెలియదు. ఈ వేషం వెనుక చాలా కథలు ప్రచారంలో వున్నాయి. కథలు ఎన్నయినా వాటి పరమార్థం ఒక్కటే. ఆ ప్రకారం భారతీయ సంస్కృతిలో ఇంటి మగపిల్లవాడికి ఒక ప్రత్యేకస్థానం వున్నది. వంశోద్ధారకుడు అనే గుర్తింపు వున్నది. ఈ క్రమంలో ఇంటి ఆడపిల్లలకు రక్షణగా వుండి కాపాడేవాడు అని ఆడపిల్లలకు అన్నివిధాలా అండదండల్ని అందించేవాడు అని, ఆడపిల్లలకు పసుపు కుంకుమల సౌభాగ్యాన్ని పర్వదినాల వేళ కానుకలుగా అందించేవాడు అని మగపిల్లాడి బాధ్యతల్ని గుర్తిస్తుంటారు. గ్రామీణుల్లో ఇట్లాంటి విశ్వాసాలు నేటికినీ ఎక్కువే. కాబట్టి తమ విశ్వాసాల్ని తరతరాలుగా పాటిస్తూ వస్తున్నారు. గ్రామ సంస్కృతిలో కనిపించే గ్రామదేవతల పండుగల సమయాల్లో కనిపించే ఈ పోతురాజు సమాజానికి తన విన్యాసాలతో అదే సందేశాన్ని అందిస్తాడు. ఇట్లాంటి సోదరుడు ఒక్కడు వుంటే చాలు సమాజంలో అంతా భయపడాల్సిందే అని సూచనలు అందిస్తాడు. అన్నదమ్ముళ్ళు పోతురాజులా అక్కచెల్లెళ్ళను అన్నివిధాలుగా కాపాడాలనే వివరణను ఈ పోతరాజులో మనం గమనించవచ్చు.

## పోతురాజు వేషం అర్హతలు :

ఇదొక ఆసక్తికరమైన అంశం. ఈ సమాచారం తెలిసినవాళ్ళు తక్కువ. వివరాల్లోకి వెళ్తే... పోతురాజు వేషం ధరించడానికి గ్రామీణ ప్రాంతాల్లో కులం, వంశం లెక్కలోకి తీసుకోబడుతాయి. తరతరాలుగా వాళ్ళే పోతురాజులుగా వేషం ధరిస్తూ వస్తుంటారు. ఈ కులాల్లో ఎక్కువగా చాకలి మంగలి మాదిగలు, మాలలు, మాలదాసరులు, కులస్థులు వుంటారు.

పోతురాజువేషం వేసే వ్యక్తులు కొన్ని నియమనిష్ఠలు పాటించవలసి వుంటుంది. ఈ క్రమంలో పోతురాజు వేషం ధరించే రోజు తలరాస్నానం చేయాలి. ఉపవాస దీక్షలో వుండాలి. అలంకరణ సామాగ్రికి పూజ చేయాలి. ఆకలితో విన్యాసాలు చేయడం కష్టం కాబట్టి పళ్ళరసాల వంటివి తీసుకునే వెసులుబాటు వున్నది. అర్హత విషయానికి వస్తే శారీరక ధారుఢ్యం వుండాలి. ఆకలిని ఓర్చుకునే శక్తి వుండాలి. మంచి గురువు దగ్గర విన్యాసాలకు సంబంధించి శిక్షణ తీసుకొని వుండాలి. ఈ శిక్షణలో భాగంగా హావభావాల్ని ప్రత్యేకంగా నేర్పిస్తారు. మంత్ర తంత్రాలు వుండవు.

## ప్రత్యేక అలంకరణ :

గ్రామదేవతల ఉత్సవాల్లో ప్రధానంగా ఆకర్షణగా పోతురాజు కన్పిస్తాడు. ఒళ్ళంతా పసుపు, కుంకుమ దిద్దుకుని, కాళ్ళకు గజ్జెలు, పూసలదండలు, చిన్నలంగోటి చేతిలోకొరడా. పట్టుకుని విన్యాసాలు చేసే పోతురాజు అలంకరణలో ఎక్కువగా పసుపువర్ణం కన్పిస్తుంది. ఈ పసుపును ఎట్లా పూసుకుంటారు ? ఏవిధంగా అది పోతురాజు గంటల తరబడి అతుక్కుపోయి కనిపిస్తుందో కొందరికి



Scanned with CamScanner

RNI No. APTEL/2003/12283

# భావవీణ

# BHAVA VEENA

Journal of Telugu Literary, Culture & Language Study

Vol : 16 Issue No. 6(2) Monthly June 2019 ISSN No. : 2456-4702 Rs. : 15/-

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Approved Journal
No. 42500



## ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి

BHAVAVEENA
Vol. 16, Issue. 6(2), June - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# Contents (విషయ సూచిక)

1. రాయల కాలంలో ఆహార విధానం - శ్రీగాకోళపు సత్యభగవాన్ 5
2. "స్వప్నవాసవదత్త నాటక లక్షణాలు" - బి. సుజాతమ్మ 8
3. ఆత్రేయ నాటకాలు - ఇతివృత్తం - వై. దివ్య 13
4. "రాముడినే హేతువడిగిన నార్లవారి సీత" - డాక్టర్. మండి అన్వర్ హుసేన్ 20
5. వేమన - తిరువళ్లువర్ సాహిత్యం - కవితాదృక్పథం - సి. లక్ష్మీపతి 24
6. షికారీల సామాజిక జీవనం - విశ్లేషణ - జి. రవీంద్ర 35
7. ప్రపంచీకరణ - తెలుగు సంస్కృతి - భాషలో వస్తున్న మార్పులు - డా॥ కె.సురేష్ కుమార్ 43
8. హంసీ శబరి - ఇందిర 49
9. మైనారిటీవాద సాహిత్యంలో తొలి పొద్దు సత్యాగ్ని - పలుకూరు కాంచన 63
10. భారతఫలం - డా॥ ఎన్. మృదుల 67
11. పిల్లల్లో భాషా వికాస రూపాలు మరియు దృక్పథాలు - డాక్టర్ రాజు బోళ్ళ & డాక్టర్ బి. ప్రసాద్‌బాబు 73
12. ఆధునిక సాహిత్యం-స్త్రీ చైతన్యం - బి. వీరన్న 76
13. అన్నమయ్య సాహిత్యం - లక్ష్యసాధన - డా॥ విస్తాలి శంకరరావు 80
14. బంజారాల తీజ్ పండుగ - కొర్ర ఝాన్సీ 86
15. వైర భక్తి - నిర్హేతుక కరుణ : పోతన, అన్నమయ్య - హరిత భట్లపెనుమర్తి 90
16. తెలంగాణ కథలు - విభక్తి స్వరూపం - భారతి 95
17. విమర్శకునిగా - పరిశోధకునిగా - సవ్వప్పగారి ఈరన్న - కుంచపాళ్ళు రాము 100
18. శ్రీ బండి నారాయణస్వామి జీవితం - సాహిత్య పరిచయం -ఎస్. రామాంజనేయులు 107
19. "శిశుపాల సంహారం" - డా॥ టి. మాల కొండయ్య 110
20. త్రిలింగశబ్దానుశాసనం- వైభక్తిక వైశిష్ట్యం - గంగిశెట్టి లక్ష్మీనారాయణ 112



Scanned with CamScanner

BHAVAVEENA
Vol. 16, Issue. 6(2), June - 2019.
ISSN No.: 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# భారతఫలం

- డా॥ ఎన్. మృదుల, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సాపూర్, మెదక్ జిల్లా.

'కావ్యం యశసే అర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే।
సద్యః పర నిర్వృతయే కాంతాసమ్మిత తయోపదేశయుజే॥'

కావ్యం యశస్సు కొరకు, ధన సంపాదనకొరకు, వ్యవహారజ్ఞానం కొరకు, అమంగళ పరిహరణం కొరకు, మోక్షసాధన కొరకు, కాంతా సమ్మితమైన ప్రబోధం కొరకు, అని మమ్మటుని అభిప్రాయం. ఈ వాక్యాలు కవి, పాఠకుల నుద్దేశించినవే. ఈ మాటలకు ఆలవాలంగా ప్రాచీన భారతీయ వాఙ్మయం నిలుస్తుంది. తెలుగులో ఆది కావ్యమైన మహాభారతాన్ని పరిశీలించినట్లయితే మహాభారత ఫలాలను స్పష్టంగా తెలియజేసినవారు - 1) రాజ రాజనరేంద్రుడు 2) నన్నయ 3) తిక్కన 4) ఉగ్రశ్రవుడు అని గుర్తించవచ్చు.

1. రాజరాజనరేంద్రుడు

రాజరాజనరేంద్రుడు నన్నయను తెలుగులో భారత రచన చేయమని అడిగాడు.

చ. విమలమతింబురాణములు ...
.......... హృదయంబు భక్తితోనే (ఆది x.10)

వ. 'అయినను నాకు ననవతరంబును శ్రీమహాభారతంబునందుల యభిప్రాయంబు పెద్దయై యుండు'. (ఆది I.11) అని అంటాడు. ఎన్ని శాస్త్రాలు ఎన్ని కావ్యానాటకాలు చదివినా కలగని ఆనందం మహాభారతం చదివితే కలుగుతుందని రాజరాజ నరేంద్రుని అభిప్రాయం. ఒక్కొక్కటి ఒక్కొక్క ఆనందాన్ని ఇవ్వొచ్చు. కాని అన్నింటి ఆనందం ఒక్క మహాభారతమే ఇవ్వగలదు. కారణం, శాస్త్రాలు, కావ్యాలు, నాటకాలు, ఆగమాలు, నీతిసూత్రాలు ఇవన్నీ కలిగింది మహాభారతం. దీనిని చదివితే ఒక పరిపూర్ణత్వం సిద్ధిస్తుందన్నది రాజు అభిప్రాయం అయ్యుండొచ్చు. ఈ మహాభారత కావ్యాన్ని ఒక వంశ చరిత్రలోని ఉత్థాన పతనాలు, జీవితంలోని ఆటుపోట్లు మన కళ్ళముందు కదలాడి జీవితాన్ని దర్శింపజేస్తాయి. అందుకే మహాభారతం నేటికీ పఠనీయ గ్రంథమైంది. భారత కథపై తనకున్న మక్కువను రాజు,

చ. అమల సువర్ణశృంగఖురమై ............ ప్రవణంబ కావునన్ (ఆది I.15)

భారతకథను వినాలి అనే ఆసక్తిచేతనే ఈ పరిశుద్ధమైన బంగారపు తొడుగుతో కూడిన కొమ్ములును గిట్టలును కల కపిల వర్ణం కలిగిన వంద ఆవులను యోగ్యులైన వేదాధ్యయనం చేసిన బ్రాహ్మణులకు దానం చేసిన ఆ ఫలితం తప్పక కలుగుతుందని, అందుకే తన హృదయం కూడా భారతకథను వినాలి అనే కోరికను కలిగి ఉందని రాజరాజనరేంద్రుడు అంటాడు. అంటే, మహాభారత ఇతి వృత్తం చదివిన వ్యక్తి లౌకిక జీవితం పట్ల కాంక్షను పెంచుకోడని. జీవితంలోని భోగం అశాశ్వతమని. తనకున్నది తోటివారితో పంచుకోడానికి కుతూహలపడతాడని మనం భావించాలి.

క. బహుభాషల బహువిధముల........ పరమార్థమిలన్ (ఆది I.17)

అనేక భాషలలో, అనేక ప్రక్రియలలో పలువురు జనులవలన భారతకథను వింటూ అందులో అధికమైన ఆసక్తిని పెంచుకొన్న వారికి అనేక యాజ్ఞులు చేయడం వలన కలిగే ఫలం గొప్ప ప్రయోజనంగా నమకూరుతుంది రాజు చెబుతాడు. యజ్ఞయాగాదులు నిర్వహించిన అనంతరం చేయవలసింది దాన ధర్మాలే. అటువంటి ధర్మకర్తృత్వ భావన కలిగించేది మహాభారతం, అని ఈ నందర్భంలో మనం అర్థం చేసుకోవచ్చు.



Scanned with CamScanner




# మూసీ

# MUSI


• Samputi : 21 • Sanchika : 9 • Pages : 60 • Rs. : 20

• ISSN 2457-0796 • July 2019

Scanned with CamScanner




వ్యవస్థాపకులు
**శ్రీ బి.ఎన్.శాస్త్రి**

సంపుటి : 21 సంచిక : 9
జూలై - 2019
'వికారి' ఆషాఢ మాసం

సంపాదకులు
**డా॥ సాగి కమలాకర శర్మ**

Printed and Published by
B. Anantha Laxmi
*Type Setting at :*
Kavyasree Graphics
Ph: 934 797 1177
Printed at : Sri Sai Process
Ph. 27563075

విడిప్రతి.20/-
సంవత్సర చందా.200/-
శాశ్వత సభ్యత్వం.2500/-
(పది సంవత్సరాలకు మాత్రమే)

చెక్కులు, డి.డి.లు 'మూసీ తెలుగు మాసపత్రిక' (MUSI Telugu Monthly Magazine) పేరుపై మాత్రమే పంపాలి.

వివరాలకు : మేనేజర్, మూసీ సాహిత్య సాంస్కృతిక చారిత్రక మాసపత్రిక
2-2-1109/బికె- ఎల్ఐజి-10,
బతుకమ్మకుంట, బాగ్ అంబర్‌పేట
హైదరాబాద్ - 500 013.
ఫోన్ : 9347971177
email : editormusi@gmail.com

INTERNATIONAL STANDARD SERIAL NUMBER
ISSN 2457-0796


# మూసీ

సాహిత్య సాంస్కృతిక చారిత్రక

చదివి దాచుకోదగిన ఏకైక తెలుగు మాసపత్రిక

## ఈ సంచికలో ... వ్యాసాలు


మూసీ సాహిత్య ధార ... 6
తెలంగాణ నాటకం – వివరు ... డా॥ గంగు కిషన్ ప్రసాద్ 7
నన్నయ భారతం – బాల్యం ... ఎన్. మృదుల 13
[illegible]
పరి–శోధన : పర్యాలోకనం ... డా॥ కాకునూరి సూర్యనారాయణ మూర్తి 23
పద్యమనోహరం –2 ... గన్నమరాజు గిరిజామనోహర బాబు 26
విశ్వనాథ సాహిత్య దర్శనం – 20 .... డా॥ జె. భారతి 27
అలరించే అనుశీలన ... డా॥ తిరుమల శ్రీనివాసాచార్య 30
పరిశోధకులు – అనుభవాలు – ఆదర్శాలు ... డా॥ జి. బాలశ్రీనివాస మూర్తి 32
నల్లగొండ జిల్లా పత్రికలు – సాహిత్య సేవ ... మునగపాటి అరవింద 36
మానవ జీవన సంఘర్షణ 'ఎడారి వాసన' ... యడవల్లి సైదులు 38
'కవిత్వ కళాతత్వ' వివేచన ,... డా॥ పి.వారిజా రాణి 40
కాలం మలచిన కవి శేషేంద్ర ... డా॥ కె.డి.డి. మృణాళిని 44
తెలంగాణ ఉత్తమ సాహితీ మూర్తి డా॥ కావూరి ... డా॥ సిహెచ్. ఆంజనేయులు 47
కథా సరిత్సాగరం (తెలుగు కథలు) ... కళా మాధవి 49
మూసీ పదవినోదం... డా. తాడేపల్లి పతంజలి 50
మహాభారతంలో మంచి కథలు ... కౌండిన్య తిలక్ (కుంతి) 51
శాసనాల ద్వారా తెలుగు భాషా పరిణామం... కీ.శే.బి.ఎన్.శాస్త్రి 55


## కవితలు


బాలమురళి ... కీ.శే.డా॥ కావూరి పాపయ్య శాస్త్రి –5; హైదరాబాద్ హైలెట్స్ ... ఎన్. ఆర్. వెంకటేశం – 6; కోయిల ... డా॥ వద్లూరి ఆంజనేయ రాజు – 12; ముండకోపనిషత్తు... జక్కని వెంకటరాజం – 22; కోటిదండాలు ... డా॥ ఎం. దేవేంద్ర – 25; వాతావరణం ... కళ్ళేపు రాజేశ్వర రావు – 26; స్కూల్ వ్యాన్ అంటే నాకు కోపం ... యడవల్లి సైదులు – 39; మందుమాయ ... మంత్రి శ్రీనివాస్ – 54; భవిష్య దృశ్యం – డా॥ వి.ఆర్. రాసాని ... 59; పునరపి జనకుడు ... పి. లక్ష్మణ రావ్ – 59;


## పుస్తక సమీక్షలు


20వ శతాబ్ది తెలుగు సాహిత్య చరిత్ర ... డా॥ శ్రీరంగాచార్య 58
1969 తెలంగాణ ఉద్యమ కవిత – జనని .... అట్టెం దత్తయ్య 60
స్వీకృతి ... 62



ఈ పత్రికలోని వ్యాసాలు, కథలు, కవితలు, అభిప్రాయాలు ఆ యా రచయితల సొంతమే కాని పత్రికకు ఆ అభిప్రాయాలతో ఎటువంటి సంబంధం లేదు.



*Printed, Published and Owned by :* **B. Anantha Laxmi,** 3-4-245/1, Lingampally, Kachiguda, Hyderbad - 500 027, Telangana.
*Office :* 2-2-1109/BK-LIG 10, Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13.
*Printed at* Sri Sai Process, 3-4-612/1, Narayanguda, Hyderabad - 500 029, Telangana.
*Editor :* **Dr. Sagi Kamalakara Sharma.** **RNI No. 37723/80**


Scanned with CamScanner

# నన్నయ భారతం - బాల్యం

**ఎన్. మృదుల,** తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సాపూర్, ఫోన్ : **9441 408 393**

"అన్ని సాహిత్యములలో మొట్టమొదటనే మహాకవులు పుట్టుదురు. మరల నంతటి కవి భాషలో పుట్టడు. చదురుగా నొకరిద్దరున్నచో నుండవచ్చును. సంస్కృతములో వాల్మీకియు తెలుగులో నన్నయగారు అట్టివారు. తరువాత నే కవులు వారిని మించలేరు. తరువాతి సర్వ కవులకు వారు పెట్టినదియే భిక్ష" (సత్యనారాయణ, విశ్వనాథ, 1956, 25) ఈ వాక్యాలు అక్షర సత్యాలు. ఇటువంటి మహా కవులను అనుసరిస్తూనో, ఖండిస్తూనో ఆయా భాషాల్లో సాహిత్యం వివరిస్తూనే ఉంటుంది. జన బాహుళ్యాన్ని ప్రభావితం చేస్తూనే ఉంటుంది.

తెలుగులో తొలి లిఖిత సాహిత్యాన్ని సృజించినది నన్నయే. "ఆంధ్ర శబ్ద చింతామణి, చాముండికా విలాసము, ఇంద్రవిజయము లక్షణ సారము అనునవి నన్నయకృతులు కావు. నందంపూడి శాసనము తప్ప భారతేతరమగు నన్నయ రచన ఏదియు లభింప లేదు" (నాగయ్య,జి. 1983, 108) అని పండితులు తేల్చారు. అందుకే ఆంధ్ర మహాభారతము ఆదికావ్యముగా, నన్నయ ఆదికవిగా నిరూపితమైనది.

"నన్నయ భట్టారకుడు వేంగిని పాలించిన తూర్పు చాళుక్య ప్రభువైన రాజరాజనరేంద్రుని క్రీ.శ. **1022-1061** ఆస్థానంలో కుల బ్రాహ్మణుడనే మంత్రిగా ఉండేవాడు. రాజకీయాలలో విద్యా సాంస్కృతిక విషయాలలో రాజుకు తోడ్పడేవారు. రాజ శాసనాలను పద్య గద్యాత్మకంగానూ, సంస్కృతాంధ్రాలలోనూ రచించేవాడు. ఆనాటి వేంగీదేశ పండిత కవులలో నన్నయ హిమవన్నగ శిఖరం వంటివాడు. తెలుగువారికి కావ్య భాషా భిక్ష పెట్టగలిగిన వాగను శాసనుడు....." (సుబ్రహ్మణ్యం, జి.వి. 2000, 27) అందుకే రాజరాజ నరేంద్రుడు భారతాంధ్రీకరణకు నన్నయను ఎంచుకున్నాడు.

"..... చారిత్రక సత్యము సర్వదా సాపేక్షికమైన సత్యము ఏదో యొకచోట నొక స్థలము నొక కాలములో మాత్రమే యదార్థము. కాని పౌరాణిక సత్యము దేశకాల పాత్రాతీతమైన నిరవధికమై నిర్వికల్పమైన సత్యము. నిత్యనూతనము. సదా సనాతనము... భారతములోని నీతులు విశ్వజనీనములు. భూలోకమున కవతరించిన మానవునకు స్వర్గారోహణమునకు దారి చూపుచున్న మహాభారతము, సార్వకాలిక మానవచరిత్ర. ఈ పరమ సత్యమును సంపూర్ణముగ సాక్షాత్కరింపజేసుకొనిన ఋషికల్పుడు, నన్నయ మహాకవి - యాంధ్ర మహాభారతము నారంభించిన ఆదికవి" (రామకృష్ణమాచార్య, నండూరి, కవిత్రయము 8,9) అందుకే రాజరాజ నరేంద్రుడు భారత ఆంధ్రీకరణను కోరుకున్నాడు. నన్నయ ఆరంభించాడు.


'భారతాన్ని ఆంధ్రీకరించడం' అన్న రాజ రాజ నరేంద్రుని కోరిక వెనకాల మత, రాజకీయ కారణాలేవి ఉన్నా వైయక్తిక కారణాలను కొన్నిటిని ఊహించవచ్చు. రాజరాజ నరేంద్రుడు, తమ్ముడైన విజయాదిత్యునితో యుద్ధంచేసి పోగొట్టుకున్న రాజ్యాన్ని తిరిగి సంపాదించుకున్నాడని చరిత్ర చెబుతున్నది. రాజ్యస్థాపన చేసుకున్న రాజరాజ నరేంద్రునికి పరిపాలనను గాడిలో పెట్టడానికీ, అన్ని వర్గాల ప్రజలలో నైతికత పెంపొందించడానికీ, అందరూ ఆమోదించే ఒక ఆదర్శవంతమైన రాజ్యాంగం అవసరమైంది. పైగా, తమిళ, మలయాళ, కన్నడ భాషలలో వెలువడిన భారతాలు వ్యాసతత్త్వాన్ని పూర్తిగా వెలువరించలేకపోవడం, అందునా ఇతివృత్తాన్ని మార్చటం వంటి కారణాలే కాక, కౌరవ పాండవుల కథ తన జీవితానికి దగ్గరగా ఉన్నట్లు రాజరాజ నరేంద్రుడు భావించి ఉండవచ్చు. తన మనో భావాలను పరోక్షంగా వ్యక్తీకరించడానికి ఎప్పటికైనా ధర్మానిదే తుది గెలుపు అని చెప్పడానికీ వ్యాస భారతాంధ్రీకరణమొకటే మార్గమని రాజు తలచి ఉండవచ్చు.

పద్దెనిమిది పర్వాల సంస్కృత భారతాన్ని ఆంధ్రీకరించడానికి పూనుకున్న నన్నయ ఆదిపర్వం (8 ఆశ్వాసాలు), సభాపర్వం (2 ఆశ్వాసాలు), అరణ్యపర్వం (4 ఆశ్వా.141ప.వరకు) సగం వద్దే ఆపివేయవలసి వచ్చింది. "నన్నయభట్టు వ్రాసిన భారత భాగములో సుమారు నాలుగు వేల పద్యములు గలవు. ఆ భాగము సంస్కృతమున సుమారు పదునేడు వేల శ్లోకములలో నున్నది. ఈ లెక్కను బట్టి నన్నయ తన గ్రంథమును నాల్గవ వంతునకు సంక్షేపించేనేమోయని భ్రమపడరాదు. నన్నయభట్టు వ్యాసుని గ్రంథావతారికా గహనమును చాలావరకు ఛేదించి మార్గాన్ని సుగమము చేసెను". (లక్ష్మీకాంతం, పింగళి, 1985, 48,49) ఈ వాక్యాల వల్ల నన్నయ సంస్కృత భారతాన్ని యథాతథంగా అనువదించకుండా మూలకథకు భంగం కలుగకుండా ఔచిత్యం పాటిస్తూ అనుసృజించాడని చెప్పవచ్చు. దీనికి కారణం లేకపోలేదు - రాజరాజనరేంద్రుని ఆస్థానంలో ధర్మతత్త్వజ్ఞులు, అధ్యాత్మ విదులు, నీతి విచక్షణులు, కవి వృషభులు లాక్షణికులు, ఐతిహాసికులు, పరమ పౌరాణికులు కొలువు తీరి ఉండేవారు. "ఈ విద్వత్సభలు కళలకు విజ్ఞానానికి విలువ కట్టేవిగా ఉండేవి" (రామానుజరావు, దేవులపల్లి. 1982 :25) కావ్యం వీరందరి మెప్పు పొందిన తరువాతే జన బాహుళ్యంలోకి వచ్చేది అనేక విషయాల సమాహారమయిన "ధర్మ తత్త్వజ్ఞులు... భారతంబు – ఆది. 1.32. వ్యాస భారతం యొక్క ఆత్మను అనుసరించే, నన్నయ భారతాన్ని ఆంధ్రీకరించడానికి పూనుకున్నాడని చెప్పవచ్చు. నన్నయ

... సాహిత్య ధార, తెలంగాణ సాహిత్య అకాడమి
సంయుక్త నిర్వహణలో
బి.ఎన్.శాస్త్రి సాహిత్యం - సమాలోచనం
**జాతీయ సదస్సు**
తేది : 10, 11 డిసెంబర్ 2019
వేదిక - సురభారతి, ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైదరాబాద్.

# మూసీ
# MUSI

• Samputi : 22 • Sanchika : 02 • Pages : 60 • Rs. : 20
• ISSN 2457-0796 • December 2019



మూసీ వ్యవస్థాపకులు
కీ॥ శే॥ భిన్నూరి నరసింహ శాస్త్రిగారు
(1932 - 2002)

Scanned with CamScanner



# మూసీ

సాహిత్య సాంస్కృతిక చారిత్రక

చదివి దాచుకోదగిన ఏకైక తెలుగు మాసపత్రిక

వ్యవస్థాపకులు
**శ్రీ బి.ఎన్.శాస్త్రి**

సంపుటి : 22 సంచిక : 2
డిసెంబర్ - 2019
'వికారి' మార్గశిర మాసం

సంపాదకులు
**సాగి కమలాకర శర్మ**

Printed and Published by
**B. Anantha Laxmi**
*Type Setting at :*
**Kavyasree Graphics**
Ph: 934 797 1177
Printed at : Sri Sai Process
Ph. 27563075

విడిప్రతి : 20/-
సంవత్సర చందా : 200/-
శాశ్వత సభ్యత్వం : 2500/-
(పది సంవత్సరాలు మాత్రమే)

చెక్కులు, డి.డి.లు 'మూసీ తెలుగు మాసపత్రిక' (MUSI Telugu Monthly Magazine) పేరుపై మాత్రమే పంపాలి.

వివరాలకు : మేనేజర్, మూసీ సాహిత్య సాంస్కృతిక చారిత్రక మాసపత్రిక,
2-2-1109/బికె - ఎల్ఐజి-10,
బతుకమ్మకుంట, బాగ్ అంబర్‌పేట,
హైదరాబాద్ - 500 013
ఫోన్ : 9347971177
email : editormusi@gmail.com

INTERNATIONAL STANDARD SERIAL NUMBER
ISSN 2457-0796

## ఈ సంచికలో ...

### వ్యాసాలు

రెడ్డి రాజులు - మహిళా సాధికారిత ... ఆచార్య కోలవెన్ను పాండురంగ విఠల్‌మూర్తి 7
తెలుగు కవిత్వం - గాంధీ ప్రభావం ... ఆచార్య ఎస్వీ రామారావు 11
తిక్కన - దశకుమార చరిత్ర ... డా. ఎన్. మృదుల 13
శ్రీమాన్ శ్రీభాష్యం విజయసారథి గారు.... జి. గిరిజామనోహర బాబు 19
బి.ఎన్.శాస్త్రి సాహిత్యం - సమాలోచనం జాతీయ సదస్సు వివరాలు 21
పద్య మనోహరం -7 ... డా॥ గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు 24
భవభూతి - ఉత్తర తెలంగాణ ... డా. సంగనభట్ల నరసయ్య 25
నిర్విరామ యక్షగాన కళాకారుడు బత్తిని వెంకయ్య ... యడవల్లి సైదులు 30
పరి-శోధన - పర్యాలోకనం-6 ... డా. కాకునూరి సూర్యనారాయణ మూర్తి 31
మూసీ పదవినోదం ... డా. తాడేపల్లి పతంజలి 34
విశ్వనాథ సాహిత్య దర్శనం - 25 ... డా. జె. భారతి 35
తెలుగు ప్రబంధ సాహిత్య అధ్యయనం ... గురిజాల రామశేషయ్య 38
రంగారెడ్డి జిల్లా క్షేత్ర సాహిత్యం - ఒక పరిశీలన ... మున్నూరు రాజు 43
తెలంగాణ సాహిత్యం - సమాలోచనం ... అట్టెం దత్తయ్య 46
శివయోగి శ్రీ శంకరారాధ్యుడు ... డా॥ రంగి కమల 48
భారతీయ సంగీతం - 39 ... సామల రాజవర్ధన్ 51
మహాభారతంలో మంచి కథలు ... కౌండిన్య తిలక్ (కుంతి) 54
శాసనముల ద్వారా తెలుగు భాషా పరిణామము ... కీ.శే. బి.ఎన్.శాస్త్రి 56

### కవితలు

జయము భిన్నూరి నరసింహ! జయము జయము ... కీ.శే. వారణాసి వీరనారాయణ శర్మ-5, స్నేహపాత్ర! భిన్నూరి నరసింహ శాస్త్రి ! ... కీ.శే. డా. వేముగంటి నరసింహాచార్యులు -5, తుకారాం అభంగం (అను) ... మంత్రి శ్రీనివాస్ - 6, గోదావరి లాంటి గరిమెళ్ళ ... ఎస్.ఆర్.పృథ్వీ - 12, అమ్మా! నాకీ జన్మనీ!! ... డా. గన్నోజు శ్రీనివాసాచారి - 18, నువ్వే! .. ఆచార్య జి. చెన్నకేశవ రెడ్డి - 22, సూఫీ గొడుగు ... డా. ఎన్. గోపి - 23, మనిషి.. డా. తిరునగరి-23, అన్నదాత ఆవేదన ... కోట్ల వెంకటేశ్వర రెడ్డి - 33, ఊపిరి దీపమా! ... జి. లక్ష్మీదేవి - 42, జ్ఞాపకాల కచేరీ ... దొంతం చరణ్ - 50. మమత - బాధ్యత ... ఘట్టు సీతారామయ్య - 53.

### సమీక్షలు

32 బ్రహ్మవిద్యల సులభ రచన ... డా. శ్రీరంగాచార్య 59
తెలంగాణ పాట - సమగ్ర అధ్యయనం .... .జాతీయ సదస్సు నివేదిక 60
స్వీకృతి ... 62

ఈ పత్రికలోని వ్యాసాలు, కథలు, కవితలు, అభిప్రాయాలు ఆ యా రచయితల సొంతమే కాని పత్రికకు ఆ అభిప్రాయాలతో ఎటువంటి సంబంధం లేదు.

*Printed, Published and Owned by* : B. Anantha Laxmi, 3-4-245/1, Lingampally, Kachiguda, Hyderbad - 500 027. Telangana.
*Office* : 2-2-1109/BK-LIG 10, Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13.
*Printed at* Sri Sai Process, 3-4-612/1, Narayanguda, Hyderabad - 500 029. Telangana.
*Editor* : Dr. Sagi Kamalakara Sharma. RNI No. 37723/80

Scanned with CamScanner

# తిక్కన – దశకుమార చరిత్ర

డా॥ ఎన్. మృదుల, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, జి.డి.సి. నర్సాపూర్, మెదక్ జిల్లా. ఫోన్ : 9441 408 393

ప్రాచీన తెలుగు సాహిత్యంలో తిక్కనది విలక్షణ వ్యక్తిత్వం. ఆయన సాహిత్య వ్యక్తిత్వం ఆధునిక కవులను (శ్రీశ్రీ), ఆయన భాషా ప్రయోగాలు ఆధునిక భాషాశాస్త్రవేత్తలను (ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి) కట్టి పడేసింది. దేశిభాషకు ప్రాముఖ్యమిచ్చే నేటి కవులకు కూడా తిక్కనే ఆదర్శం. ఇందుకు కారణం ఆయన సాహిత్యాన్ని జీవితంతో మేళవించిన నేర్పరి కావడమే.

తిక్కన మంత్రిత్వం కూడా నెరపి ఉండడంతో ఆయన రచించిన నిర్వచనోత్తర రామాయణం, ఆంధ్ర మహాభారతం రెండూ కూడా కావ్యకళనే కాక, రాజసం, లౌకికం, మానవతలను వెలువరిస్తూ ఉంటాయి. ఈయనలోని ఈ బహుముఖీనతను పరిపూర్ణంగా ప్రస్తావించిన ఏకైక కవి కేతన.

**దశకుమార చరిత్ర :** దశకుమార చరిత్ర పన్నెండు ఆశ్వాసాల కథాకావ్యం. దీనిని కేతన తిక్కనకు అంకితమిస్తూ మొదటి ఆశ్వాసాన్ని సంపూర్ణంగా కృతిభర్త వంశవర్ణనకే నియుక్తం చేశాడు. ఈ ఆశ్వాసం ఆనాటి చరిత్ర తెలుసుకోవడానికి కూడా ఒక గొప్ప ఆధారం.

కేతన మొదటి ఆశ్వాసంలో తిక్కన వంశవర్ణన చేయడమే కాక తిక్కన వ్యక్తిత్వాన్ని ప్రతిఫలింపజేస్తూ ఆశ్వాసాద్యంత పద్యాలను రచించాడు. ఈ పద్యాలలో కేతన ప్రయోగించిన విశేషణాలు తిక్కన ఉత్తమ వ్యక్తిత్వాన్ని పట్టి చూపుతూ కవికి ఉండవలసిన లక్షణాలను కూడా తెలియజేస్తాయి.

కేతన ఆయా పద్యాలలో తిక్కన గూర్చి ప్రస్తావిస్తూ ప్రయోగించిన విశేషణాలను ప్రధానంగా ఆరు విభాగాలుగా గుర్తించవచ్చు. **1. గుణ సంబంధం 2. విద్యా సంబంధం 3. కళా సంబంధం 4. జన సంబంధం 5. వైభవ సంబంధం 6. రూప సంబంధం.** ఈ విభాగాలను పరిశీలించినట్లయితే –

## గుణ సంబంధము

కేతన తిక్కనను దగ్గరగా చూసినవాడు కాబట్టి ఆయనలోని అనేక గుణాలను గుర్తించాడు.

**1. పవిత్రమూర్తి :** కేతన కాలంలో అనేక సందర్భాలలో తిక్కనలోని స్వచ్ఛతను కీర్తిస్తాడు. ఆయనను పవిత్రమూర్తిగా, పుణ్యమూర్తిగా, అమల చరితునిగా భావిస్తాడు.

పవిత్ర చరిత్రుడు 1 ఆ. 3; పుణ్యమూర్తి – 1.101,120; సత్యశీలము – 2.118; అతుల శుభచరిత్రుండు – 2.120; పుణ్య



చరిత్రు – 4.128; పుణ్యయుత కృత్యునకున్ – 4.129; నిర్మల మార్గవృత్తి మరణీయ – 5.134; ఆర్జిత బహువిధ పుణ్య – 8.95; పుణ్యుండు – 9.84; పవిత్రమూర్తి – 9.84; పుణ్యశ్లోకతా పాత్ర – 10.192; అదోషుండు – 10.194; అమల చరిత రూఢుడు – 10.194.

పై విశేషణాలు తిక్కనను పవిత్రునిగా, పుణ్యశీలునిగా, స్వచ్ఛమైన హృదయం కలవానిగా తెలియజేస్తున్నాయి. ఆ పవిత్రతే ఆయనను ఆరాధ్యకవిగా తెలుగు సాహితీ ప్రపంచంలో నిలిపింది.

**2. త్యాగశీలి :** త్యాగ గుణానికి తిక్కన పరాకాష్ఠ. రాజు వద్ద కవిగా తాను పొందవలసిన మర్యాద, మన్ననలను తనకంటె ముందుగా తోటి కవిమిత్రులకు అందించాలనే తపన కలిగినవాడు తిక్కన. కావ్యగోష్ఠులు ఏర్పరచి అనేకమంది కవులకు అండగా నిలిచినట్లు కేతన ప్రయోగించిన విశేషణాల వల్ల తెలుస్తున్నది. "కవైనవాడు కృతులిచ్చి, తద్వారా రక్ష పొందాలంటే ఎక్కడనో, ఎప్పుడో తప్ప సరసులైన రాజులు గానీ, మంత్రులు గానీ, సంపన్నులు గానీ లభించటమూ దుస్తరమే". ఇన్నీ విచారించగా, కేతన గుండెకు నచ్చిన గుండె ఏమిటంటే – తిక్కరాజు కవి... తిక్కన కవీ, పండితుడూ, తత్పోషకుడునూ, ఈ నా మాటలు కాక కేతన వాక్యాలే చూపుతాను.

Scanned with CamScanner

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల


సదాశివపేట, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Telugu Literary, Culture & Language Studies

Vol. 16 - Issue. 01 - Spl. Edition - February 2019 - ISSN No. : 2456-4702

UGC
University Grants Commission
UGC Approved Journal
No. 42500

# సాహిత్యం - నవరసాలు

## జాతీయ సదస్సు

తేది : 21-02-2019


ప్రత్యేక సంచిక - ప్రధాన సంపాదకురాలు :

డా॥ ఎస్. బేబిరమణి

శాఖాధిపతి, తెలుగు విభాగం,

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సదాశివపేట, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.


Scanned with CamScanner

| | | |
|---|---|---|
| జానపద సాహిత్యంలో కరుణ రస పోషణ | - పెండ్యాల భార్గవి | 86 |
| 27. రామదాసు కీర్తనలలో - భక్తి రసం | - నిమ్మ లావణ్య | 89 |
| 28. ప్రబంధ సాహిత్యంలో హాస్యరస పోషణ | - నడిమెట్ల శివశేఖర్ | 92 |
| 29. తెలుగు నవలా సాహిత్యం - నవరసాలు | - మలిపెద్ది నాగరాజు | 94 |
| 30. ప్రబంధ సాహిత్యంలో వెల్లివిరిసిన శృంగార చంద్రికల భోగవైభాగ్యం | - డా॥ పల్లి చిన్నారావు | 96 |
| 31. మను చరిత్రలో శృంగార రస పోషణ | - చామనపల్లి పృథ్వీరాజు | 102 |
| 32. నాటక సాహిత్యం - రసం - రస సమన్వయం | - శ్రీమతి రాజ్యలక్ష్మి | 105 |
| 33. భార్గవరామ చరిత్రం - వీర రసపోషణ | - జి. రమేశ్ | 109 |
| 34. ప్రబంధ కావ్యం - శృంగార రసం | - దేవసాని సోని | 112 |
| 35. శృంగార నైషధం - శృంగార రస పోషణ | - వేణు జంగిటి | 115 |
| 36. వేయి పడగలు - కరుణ, శృంగార, భక్తి రసాలు | - అవధానం సుజాత | 118 |
| 37. కవిత్రయ భారతం - రసావిష్కరణ | - డా॥ బాచిమంచి వెంకటేశ్వర్లు | 122 |
| 38. నవరస మిశ్రితం - ప్రభావతీ ప్రద్యుమ్నం | - డా॥ పి. లలితవాణి | 125 |
| 39. కరుణరసాత్మక నవల 'మూగవాని పిల్లనగ్రోవి' | - డా॥ ఎం. రమేశ్ బాబు | 129 |
| 40. శివకవుల సాహిత్యం - రసవాదం | - నందిగామ నిర్మలకుమారి | 132 |
| 41. కె. సభా కథలు - కరుణరసం | - వారణాసి మల్లీశ్వరి | 137 |
| 42. భాగవతంలో అద్భుత రసం | - కుమ్మరి ఎల్లప్ప | 140 |
| 43. "దంపతుల ప్రథమ కలహం" కథలో "కరుణ రసం' | - డా॥ బి. భీమమ్మ | 143 |
| 44. కవిత్రయ భారతం - నవరస రమ్యం | - డా. పి.వి. ఉమాశశి | 146 |
| 45. నానారసాభ్యుదయోల్లాసము | - డా. ఎన్. మృదుల | 150 |
| 46. రంగనాథ రామాయణం, మొల్ల రామాయణాలలో నవరసాల పరిశీలన | - శివునూరి చంద్రశేఖర శర్మ | 153 |
| 47. తిక్కన మహాభారతంలో నవరసాలు | - యం. స్వర్ణలత | 159 |
| 48. జానపద గేయాలు - హాస్యరసం | - నందూరి అనంతలక్ష్మి | 162 |
| 49. నన్నయ్య భారతం - మధుర రస గుణాలు | - ఎల్. రేఖ | 165 |
| 50. జానపద పురాణ సాహిత్యంలో రస చర్చ | - కొండిగారి బుచ్చయ్య | 170 |
| 51. యం.డి. సౌజన్య నాటికలు - రస పోషణ | - డా॥ బూసి వెంకటస్వామి | 174 |
| 52. భానుమతీ రామకృష్ణ గారి అత్తగారి కథలు - హాస్యం | - డాక్టర్ వై. శ్రీలత | 179 |


Scanned with CamScanner

# నానారసాభ్యుదయోల్లాసము

- డా. ఎస్. మృదుల, సహాయాచార్యులు, తెలుగు విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సాపూర్, మెదక్ జిల్లా, తెలంగాణ.

తిక్కన రామాయణ, మహాభారతాలు రెండూ రస పోషణలో ప్రత్యేకతలను కలిగి ఉంటాయి. అందునా మహాభారతానిది అగ్రస్థానం తిక్కన మహాభారతంలో చేసిన రస ప్రయోగాలను ప్రధానంగా మూడు రకాలుగా గుర్తించవచ్చు.

1. ఏకరస ప్రయోగాలు
2. ద్విరస ప్రయోగాలు
3. బహురస ప్రయోగాలు

## 1. ఏకరస ప్రయోగాలు :

మహాభారతంలో ఏకరస ప్రయోగాలు తక్కువే అయినా ఆ ప్రయోగాలలో తిక్కన విలక్షణతను సాధించాడు. వాటిని పరిశీలించినట్లయితే ప్రముఖంగా ఐదు రకాలు అని భావించవచ్చు.

1.1 శృంగారం　　1.2 కరుణం
1.3 రౌద్రం　　1.4 వీరం
1.5 బీభత్సం

### 1.1 శృంగారం :

తిక్కన ఎంచుకున్న మహాభారత ఇతివృత్తం శృంగార రసపోషణకు అనుకూలంగా లేకపోయినప్పటికీ, శృంగార భావాల తలపోతలో రసప్రయోగం చేశాడు. 'కెంగేలు గేలితో గీలించి.....యభిమత క్రీడనములకు నలవరింతు' (విరా.II 310). కీచకుని మనసులో రేకెత్తిన శృంగార భావాలను తిక్కన పై పద్యంలో ప్రకటించాడు. ప్రతినాయకుని పరంగా వర్ణించబడిన ఈ శృంగారం ఆభాసగా నిలుస్తుంది.

### 1.2 కరుణం :

తిక్కన కరుణ రసప్రియుడు. కరుణ రసాన్ని విరాట పర్వం మొదట్లోనే తిక్కన ప్రస్తావించాడు. 'కరుణారసము వొంగి తొరగెడు చాడ్పున.......' (విరా.II 12) అని కరుణరస ప్రీతిని వ్యక్తీకరించాడు. మహాభారత యుద్ధానంతరం స్త్రీ పర్వంలో తిక్కన వర్ణించిన కరుణ రసం అన్యులకు సాధ్యం కానిది.

### 1.3 రౌద్రం :

తిక్కన భీముని ప్రస్తావనలో అధికంగా ప్రయోగించే రసం - రౌద్రం. కీచకవధ ఘట్టంలో అత్యంత గుంభనంగా సాగిన మల్లయుద్ధంలో తిక్కన రౌద్రాన్ని అభివర్ణించాడు. 'తిగిచిన నడుగులు దెరలక........ రౌద్రవృత్తినొంచుచొండు రులకు వెక్కసముగ' (విరా.II 347). రౌద్రరస మన: ప్రవృత్తులతో ఒకరికొకరు అసాధ్యులైపోయారని తిక్కన వర్ణించాడు. మల్లయుద్ధకళ పై ఆయనకున్న అవగాహనను పై పద్యం కళ్ళకు కడుతుంది.

### 1.4 వీరం :

మహాభారత ఇతివృత్తం ఆదినుండి అంతం వరకు వీరరసాన్నే ఆశ్రయించుకొని సాగింది. అందుకు భీష్మ ద్రోణ, కర్ణ, శల్య, సౌప్తిక పర్వాలు పూర్తి స్థాయి ఉదాహరణలుగా నిలుస్తాయి. 'శల్యునారాచపంచకమున నొప్పించి......నెక్కుడగు గాని యసదుగా డీత దనిరి' (భీష్మ.1.272) యుద్ధరంగంలో అభిమన్యుడు చెలరేగిపోతున్న తీరును పై పద్యం తెలుపుతుంది. ఆయా సందర్భాలలో యుద్ధరంగాన్ని, అడుగడుగునా తన యుద్ధ నైపుణ్యాన్ని వీరరసంతో మేళవించి వర్ణించాడు.

### 1.5 బీభత్సం :

కురుక్షేత్ర సంగ్రామానంతరం గాంధారి చూసిన యుద్ధ భూమి -'ప్రేవులు గండలు పెతికి వేటాడి...... వృకంబులును మానసము వికలంబుసేయ' (స్త్రీ.II.9)గా ఉన్నది. ఈ దృశ్యం ఒళ్ళు గగుర్పొడిచే బీభత్స ప్రధానమైనది. ఈ సందర్భం కూడా తిక్కనకు యుద్ధభూమితో ఉన్న పరిచయాన్ని తెలుపుతుంది.



Scanned with CamScanner